www.samasamajam.in

# సమ సమాజం

ప్రశ్నించే అక్షరం... ప్రజలకోసం... తెలుగు దిన పత్రిక

తెలంగాణ | గురు వారం, 10 నవంబర్ 2022 | ఎడిటర్ : గోసుకొండ వృద్విరాజు | సంపుటి - 07, సంచిక-186 | పేజీలు - 4 వెల రూ. 5/-

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Karimnagar, Warangal, Mahaboobnagar, Kammam, Medak

సుప్రీం చీఫ్ జస్టిస్‌గా డివై చంద్రచూడు

## ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

### హాజరైన కేంద్రమంత్రులు, నేతలు





**న్యూఢిల్లీ, నవంబర్ 9 (సమ సమాజం):** సుప్రీంకోర్టు 50వ ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ ధనుంజయ్ యశ్వంత్ చంద్రచూడ్ ప్రమాణ స్వీకారం చేశారు. సీజేఐగా రెండేళ్ల పాటు ఆయన విధులు నిర్వర్తించనున్నారు. 2024, నవంబర్ 10వ తేదీ వరకు ఆయన సీజేఐగా ఉంటారు. రాష్ట్రపతి భవన్‌లో ఈ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమం జరిగింది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఆయన చేత ప్రమాణ స్వీకారం చేయించారు. జస్టిస్ చంద్రచూడ్ 1959, నవంబర్ 11న జన్మించారు. 1979లో ఆయన ఢిల్లీలోని సెయింట్ స్టీఫెన్స్ కాలేజీలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేశారు. 1982లో ఢిల్లీ యూనివర్సిటీ నుంచి ఎల్‌ఎల్‌బి పూర్తి చేశారు. 1983లో హార్వర్డ్ యూనివర్సిటీలో ఎల్‌ఎల్‌ఎమ్ చేశారు. 1986లో హార్వర్డ్ నుంచే జురిడికల్ సైన్సెస్‌లో(ఎస్జేడీ) డాక్టర్ పట్టా పొందారు. 44 ఏళ్ల క్రితం సీజేఐ డీవై చంద్రచూడ్ తండ్రి జస్టిస్ వైవీ చంద్రచూడ్ కూడా భారత ప్రధాన న్యాయమూర్తి చేశారు. జస్టిస్ వైవీ చంద్రచూడ్ అత్యధికంగా ఏడేళ్ల పాటు సీజేఐగా చేశారు. 1998 నుంచి 2000 వరకు అదనపు సొలిసిటర్ జనరల్‌గా జస్టిస్

3లో



3లో

## కొనసాగిన నిజాం విద్యార్థినుల ఆందోళన

### గ్రామీణ విద్యార్థులకు వసతి కల్పించాలని డిమాండ్

## ప్రగతిభవన్..రాజ్‌భవన్ మధ్య రాజుకున్న నిప్పు



- తనది ప్రగతి భవన్ కాదని తేల్చిన తమిళిసై
- బిల్లులపై ఎలాంటి ఆలస్యం జరగడం లేదు
- నా ఫోన్లనూ ట్యాప్ చేస్తున్నారన్న తమిళిసై
- యూనివర్సిటీల కామన్ బిల్లు ఎందుకని ప్రశ్న
- ఇన్నాళ్లూ రిక్రూట్‌మెంట్లు ఎందుకు ఆపారని నిలదీత
- మీడియా సమావేశంలో ఘాటుగానే స్పందించిన గవర్నర్

3లో

## గవర్నర్ సందేహాలు నివృత్తి చేస్తాం: సబిత



**హైదరాబాద్,నవంబర్9(సమ సమాజం):** తెలంగాణలోని యూనివర్సిటీల ఉమ్మడి నియామక బోర్డుపై గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ సందేహాలను నివృత్తి చేస్తామని రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సబిత ఈ వ్యాఖ్యలు చేశారు. వర్సిటీల ఉమ్మడి నియామక బోర్డుపై న్యాయపరమైన అన్ని అంశాలను గవర్నర్‌కు వివరిస్తామని తెలిపారు. నిజాం కళాశాల హాస్టల్ వివాదంపై ఓయూ వీసీ ప్రొఫెసర్ రవీందర్ యాదవ్, నిజాం కాలేజీ ప్రిన్సిపల్‌తో

3లో



- ప్రైవేటీలకరణ వ్యతిరేక ఆందోళన ఉధృతం
- కార్మికుల ర్యాలీని అడ్డుకున్న పోలీసులు
- ఎక్కడిక్కడే అరెస్ట్ చేసి స్టేసన్‌కుతరలింపు
- మోడీకివ్యతిరేకంగా కార్మిక సంఘాల ఆందోళన
- మోడీ గో బ్యాక్ అంటూ మిన్నంటిన నినాదాలు

## విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

**విశాఖపట్టణం,నవంబర్9(సమ సమాజం):** విశాఖలో స్టీల్ ప్లాంట్‌ఆందోళనతో ఉద్రిక్తత చోటుచేసుకుంది. ఉక్కు ప్రైవేటీకరణ అంశాన్ని ప్రధాని మోడీ దృష్టికి తీసుకెళ్లేందుకు చేపట్టిన నిరసన కార్యక్రమాల్లో భాగంగా బుధవారం ఉదయం అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో విశాఖ స్టీల్ ప్లాంట్ మెయిన్ గేటు దగ్గర నుండి కార్మికుల పాదయాత్ర బయలుదేరుతుండగా... ఉద్రిక్తత చోటుచేసుకుంది. పాదయాత్రకు బయలుదేరిన నేతలను, కార్మికులను పోలీసులు అడ్డుకున్నారు. తోపులాట జరిగింది. విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. వడ్లపూడు వద్ద స్టీల్ ప్లాంట్ కార్మికులు, ఉద్యోగులు రోడ్డెక్కి నిరసనకు దిగారు. ప్రధాని మోడీకి వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు.. వడ్లపూడు వద్ద ఉక్కు ఉద్యోగుల ర్యాలీని అడ్డుకునే ప్రయత్నం చేశారు. ఈ సమయంలో.. ఆందోళనకారులు.. పోలీసులతో వాగ్వాదానికి దిగారు. దీంతో వాహన రాకపోకలకు తీవ్ర అంతరాయం కలిగింది. ఈనెల 12న ప్రధాని మోడీ పర్యటన ఉండటంతో..

3లో

## ప్రత్యేక తెలంగాణలో నిరుద్యోగులకు దగా

- ఇదిగో..అదిగో అంటూ ఊరిస్తున్న నోటిఫికేషన్లు
- పోలీస్ ఉద్యోగాల్లో ప్రకటనలేని ఈడబ్ల్యూఎస్ కోటా
- సిఎం కెసిఆర్‌కు రేవంత్ రెడ్డి బహిరంగ లేఖ



**హైదరాబాద్, నవంబర్9(సమ సమాజం):** ప్రత్యేక రాష్ట్రం వస్తే.. ఉద్యోగాలు వస్తాయని విశ్వసించిన యువతకు మీ పాలనలో మొండిచేయి చూపించారని కెసిఆర్ తీరుపై పిసిసి చీఫ్ రేవంత్ రెడ్డి మండిపడ్డారు.

3లో


## రాజమండ్రి రైల్వేస్టేషన్ వద్ద పట్టాలు తప్పిన గూడ్స్

పలు రైళ్ల రాకపోకల్లో తీవ్ర అంతరాయం



**రాజమండ్రి, నవంబర్9(సమ సమాజం):** రాజమండ్రి రైల్వేస్టేషన్ వద్ద గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. రాజమండ్రి ఐఎల్టీడీ ప్లైఓవర్ వద్ద తెల్లవారుజామున ఈ ఘటన చోటు చేసుకుంది. గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. విశాఖ నుంచి విజయవాడ వెళ్తున్న గూడ్స్ రైలు పట్టాలు తప్పడంతో పలు రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. ఈ ప్రమాదంపై

3లో



## ప్రధాని పర్యటను అడ్డుకునే కుట్రలు

- అభిశృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నారు
- కెసిఆర్ తీరుపై మండిపడ్డ బిజెపి ఎంపి లక్ష్మణ్

**న్యూఢిల్లీ,నవంబర్9(సమ సమాజం):** కేంద్రం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఓర్వలేకే సీఎం కేసీఆర్ ప్రధాని మోడీ పర్యటనను అడ్డుకుంటామని అంటున్నారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ మండిపడ్డారు. బీజేపీని, ప్రధాని మోడీని రాజకీయంగా ఎదుర్కోలేకే ఇలాంటి వ్యాఖ్యలు చేస్తున్నారని చెప్పారు. ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలు, వాగ్దానాలు నిలబెట్టుకోవడంలో ఆయన విఫలమయ్యారని ఆరోపించారు. ప్రధాని మోడీ తెలుగు రాష్ట్రాల్లో పలు కార్యక్రమాలు చేపడుతున్నారని, కేంద్ర నిధులతో అభివృద్ధికి

3లో

## హారికకు ఎమ్మెల్సీ కవిత భరోసా

ఎంబిబిఎస్ కోర్సు పూర్తికి ఆర్థిక సాయానికి హామీ



**నిజామాబాద్,నవంబర్9(సమ సమాజం):** చదువుల తల్లి హారికకు ఎమ్మెల్సీ కవిత భరోసా ఇచ్చారు. యూట్యూబ్ ద్వారా క్లాసులు విని ఎంబీబీఎస్ సీటు సాధించిన నిజామాబాద్ జిల్లాలోని నాందేవ్‌గూడకు చెందిన హారికకు అండగా నిలిచారు. ఎంబీబీఎస్ సీటు సాధించినప్పటికీ ఆర్థికస్థోమత లేని కారణంగా కాలేజీలో చేరని పరిస్థితి ఉన్న విషయాన్ని

3లో

## ఎట్టకేలకు రాజాసింగ్‌కు బెయిల్

- 40 రోజుల అనంతరం షరతులతో మంజూరు
- పిడి యాక్ట్ విధించడాన్ని సమర్థించుకున్న ప్రభుత్వం
- సస్పెన్షన్ ఎత్తివేతపై బిజెపి నిర్ణయం తీసుకునే ఛాన్స్



**హైదరాబాద్, నవంబర్9(సమ సమాజం):** బీజేపీ ఎమ్మెల్యే రాజాసింగ్ కు ఎట్టకేలకు బెయిల్ మంజూరైంది. ఆయనకు హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ ను మంజూరు చేసింది. గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్‌కు బెయిల్ మంజూరైంది. 40 రోజులుగా జైలులో ఉన్న ఆయనకు తెలంగాణ హైకోర్టు షరతులతో కూడిన బెయిల్ మంజూరు చేసింది. రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేయవద్దని కోర్టు సూచించింది. రాజాసింగ్ జైలు నుంచి బయటకు వస్తే లా అండ్ ఆర్డర్ సమస్య తలెత్తే అవకాశం ఉందని అడ్వకేట్ జనరల్ బిస్ ప్రసాద్ మంగళవారం హైకోర్టుకు తెలిపారు. ఎమ్మెల్యే రాజాసింగ్‌పై పీడీ యాక్ట్ విధించడంపై హైకోర్టులో వాదనలు సుదీర్ఘంగా కొనసాగాయి. రాజాసింగ్ ఓ వర్గాన్ని కించపరిచేలా వ్యాఖ్యలు చేశాడని, ఎమ్మెల్యే రాజాసింగ్ పై ఇప్పటికే 101 కేసులు ఉన్నాయని, అందులో18

3లో

## రసాయన పరిశ్రమ తరలించాలని దీక్ష

### కొండమడుగు గ్రామస్థులకు కోమటిరెడ్డి మద్దతు



**యాదాద్రి భువనగిరి,నవంబర్9(సమ సమాజం):** రసాయన పరిశ్రమను తరలించాలని కొండమడుగు గ్రామస్తులు చేస్తున్న రిలే నిరాహార దీక్షఆరో రోజు కొనసాగుతోంది. వీరి నిరసనకు కాంగ్రెస్ పార్టీకి చెందిన భువనగిరి ఎంపీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఉదయం శిబిరానికి వచ్చిన ఆయన గ్రామస్తులకు మద్దతు ప్రకటించారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండలం కొండమడుగు గ్రామం వద్ద చందక్ లాబరేటరీ రసాయన పరిశ్రమను అక్కడి నుంచి తరలించాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. మునుగోడు ఉప ఎన్నికల సమయంలో ఆస్ట్రేలియా వెళ్లిన కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇటీవలే తిరిగి

3లో

## సంపాదకీయం

# పార్టీలకు ఎన్నికల పండగ !

ఇకముందు అంతా ఎన్నికల కాలమే. వరుసగా ఎన్నికలు వచ్చి పడుతున్నాయి. అయినా దేశంలో పరిస్థితులు ఆరడం లేదు. నేతల ఆలోచనల్లో మార్పు రావడం లేదు. ఎన్నికల ముందు హామీలు గుప్పించడం తప్ప కార్యక్షేత్రంలో ప్రజలకు అసవరమైన పనులు చేయడంలో నేతలు విఫలం అవుతు న్నారు. అలాగే అభివృద్ధి పనులు వెనక్కి పోతున్నాయి. ఎన్నికల్లో అలవికాని హామీలు గుప్పిస్తున్నారు. మొన్నటి మునుగోడు ఉప ఎన్నికనే తీసుకుంటే బిజెపి సైతం హామీలు గుప్పించింది. తెలంగాణలో విభజన సందర్భంగా ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. అంతెందుకు విభజన హామీలు 8ఏళ్లయినా అమలుకు నోచుకోవడం లేదు. విశాఖ పర్యటనకు వస్తున్న ప్రధాని ఉక్క సంస్థ ప్రైవేటీకరణపై మాట్లాడి చిత్తశుద్ధి చాటుకుంటారా లేదా అన్నది చూడాలి. నిజానికి ఎన్నికల్లో కూడా నిజాయితీగా మాట్లాడాలి. ప్రజలకు అభూతకల్పనలు చూపడం సరికాదు. ఇకపోతే మహిళా రిజర్వేషన్లను అటకెక్కించిన మోడీ దానిగురించి మాట్లాడడం లేదు. హిమాల్ ఎన్నికల్లో మాత్రం మహిళలకు 33శాతం కోటా అంటూ మేనిఫెస్టోలో ప్రకటించారు. ఇవన్నీ ఒక ఎత్తయితే పెరుగుతున్న నిరుద్యోగం,ధరలు,జిఎస్టీ తదితర అంశాలపై అధికార బిజెపి మాట్లాడడం లేదు. త్వరలో జరగనున్న గుజరాత్, హిమాచల్ ఎన్నికల్లో గెలుపుకోసం బిజెపి అడ్డదారులు తొక్కుతోందే తప్ప ప్రజల సమస్యలను పట్టించుకోవడం లేదు. ఇక్కడ డబుల్ ఇంజిన్ సర్కార్‌లే ఉన్నా అభివృద్ధి మాత్రం ఎక్కడా కనిపించదు. ఇలా ఇష్టం వచ్చినట్లుగా బిజెపి వ్యవహరిస్తోంది. తాను అనుకున్నదే చేస్తూ..దానికి ప్రజా సంక్షేమం లేదా దేశాభివృద్ధి అన్న కలర్ ఇవ్వడం ద్వారా మోడీ ప్రచారం చేసుకుంటున్నారు. ఏ పనిచేసినాఆజాదీకి అమృత్ మహోత్సవ్ అంటూ డాంబికాలకు పోతున్నారు. అనేకానేక సమస్యలు ఉన్నా వాటిని పరిష్కరించే చిత్తశుద్ధిని ప్రకటించడం లేదు. తమకు ఏది అవసరమో అదే చేస్తున్నారు. ఈ క్రమంలో కేంద్రంలో ఉన్న అధికారాన్ని అడ్డుపెట్టుకుని నిబంధనలను ఇష్టం వచ్చినట్లు మారుస్తోంది. ఎలక్టోరల్ బాండ్స్ చట్టబద్దతపై సుప్రీంకోర్టు ఒకవైపు విచారణ చేస్తోంది. మరోవైపు ఎన్నికల నిబంధనావళి అమలులో ఉంది. అయినా, ఎలక్టోరల్ బాండ్ల రూపంలో కార్పొరేట్ నిధుల ప్రవాహానికి కేంద్ర ప్రభుత్వం గేట్లు ఎత్తివేసింది. ఈ మేరకు నవంబర్ నెలలో కూడా బాండ్ల అమ్మకానికి అనుమతి ఇస్తూ గుట్టుచప్పుడు కాకుండా ఉత్తర్వులు జారీ చేసింది. ఎన్నికలపై తీవ్ర ప్రభావం చూపేలా మోడీ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయంవెలుగులోకి రావడంతో విమర్శలు వెలువెత్తుతున్నాయి. 2018లో ఎలక్టోరల్ బాండ్స్‌ను ప్రవేశ పెడుతూ జారీ చేసిన నిబంధనల ప్రకారం ప్రస్తుతం వాటి విక్రయానికి వీలులేదు. ప్రతి ఏటా జనవరి, ఏప్రిల్, జులై, అక్టోబర్ నెలల్లో ప్రతి నెల పదిరోజులు ఎలక్టోరల్ బాండ్లను విక్రయిస్తారు. సాధారణ ఎన్నికలు జరిగే సంవత్సరంలో అదనంగా మరో 30 రోజులు బాండ్ల అమ్మకానికి అవకాశం ఉంది. వీటిని కార్పొరేట్ సంస్థలు కొనుగోలు చేసి తమకు నచ్చిన రాజకీయపార్టీకి విరాళంగా ఇయ్యవచ్చు. గుజరాత్, హిమాచల్ ప్రదేశ్‌ల అసెంబ్లీ ఎన్నికలకు ఇటీవల నగారా మోగినప్పటికీ ఎలక్టోరల్ బాండ్స్ నిబంధనలు కార్పొరేట్ సంస్థల నుండి విరాళాల సేకరణకు ఆటంకంగా మారాయి. ఆ నిబంధనల ప్రకారం జనవరి దాకా కార్పొరేట్ సంస్థల నుండి కొత్తగా విరాళాలు తీసుకోవడానికి వీలులేదు. దీంతో వాటిని సవరిస్తూ కేంద్రం తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ఈ సవరణ ప్రకారం ఈ నెల 9వ తేదినుండి 15 వ తేది వరకు ఎలక్టోరల్ బాండ్లను విక్రయించవచ్చు. ఈ బాండ్లను కార్పొరేట్ సంస్థలు కొనుగోలు చేసి రాజకీయ పార్టీలకు విరాళంగా ఇవ్వవచ్చు. 2020-21 సంవత్సరంలో ఎలక్టోరల్ బాండ్స్ రూపంలో వచ్చిన నిధులలో 75 శాతం బిజెపికే అందాయి. మరోవైపు ఈ ఏడాది జులైలో 389.50 కోట్ల రూపాయల విలువైన ఎలక్టొరల్ బాండ్ల విక్రయం జరగ్గా, అక్టోబర్‌లో 10,246 కోట్ల రూపాయల బాండ్లను కార్పొరేట్ సంస్థలు కొనుగోలు చేశాయి. ఎలక్టొరల్ బాండ్స్‌కు అనుమతించడం రాజకీయ అవినీతికి చట్టబద్దత కల్పించడమేనని సిపిఎం ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి విమర్శించారు.ఈ మేరకు చేసిన ట్వీట్‌లో ఎలక్టోరల్ బాండ్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. వీటి రాజ్యాంగ బద్దతపై దాఖలైన పిటిషన్‌ను సుప్రీం కోర్టు డిసెంబర్ ఆరున విచారించ నుందని ఆయన తెలిపారు. ఈ పరిస్థితుల్లో కొత్తగా విక్రయాలకు ఎలా అనుమతిస్తారని ఆయన ప్రశ్నించారు. ఎన్నికల వేళ ఎలక్టొరల్ బాండ్స్‌కు అనుమ తించడం ఎలక్షన్‌కోడ్‌ను ఉల్లంఘించడమేనని విమర్శలు వస్తున్నాయి. సుప్రీంకోర్టులో విచారణలో ఉండగానే కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం దిగ్భ్రాంతిని కలిగిస్తోందని పలువురు పేర్కొన్నారు. ఈ నిర్ణయంతో దాదాపుగా సంవత్సరం మొత్తం కార్పొరేట్ నిధులు పార్టీలకు అందుబాటులో ఉంచినట్టు అయ్యిందని తెలిపారు. ఇలా బిజెపి కూడా ప్రజలను వంచించే పార్టీగా తీసిపోదని నిరూపించుకుంటోంది. బిజెపికి ఓటేయడం వల్ల ఫలానా మంచిపని జరిగిందన్న దాఖలాలు లేవు. నోట్లరద్దుకు నవంబర్ 8తో ఆరేళ్లు గడిచాయి. ఎలాంటి ఫలితం రాలేదు. జిఎస్టీ వసూళ్లతో సామాన్యులు కుదేలవుతున్నా పట్టించుకోవడం లేదు. నిరుద్యోగం పెరుగుతున్నా స్పందన లేదు. విపక్షాలు అంటే లెక్కలేని తనం ఉంది.ప్రజలంటే ఓట్లు వేసే యంత్రాలుగా చూస్తున్నారు. ఈ క్రమంలో మనం బిజెపి నేంచి ఇంకా ఏమీ ఆశిస్తామన్నది ముఖ్యం. ఏదో చేస్తారని భ్రమించడం కూడా ఉత్తిదే. రేపటి ఎన్నికల్లో ప్రజలు మునుగోడులో ఆలోచించాలి. హామీలు నెరవేర్చే వరకు బిజెపిని నిలదీయాలి. ఉత్తరాదిలో బిజెపి వైఖరి తేలినందున హిమాచల్, గుజరాత్‌లో ఇంకా చెప్పడానికి ఏమీ ఉండకపోవచ్చు. అక్కడ ప్రజలు ఎలా ఆలోచిస్తారా అన్నది చూడాలి.

పృధ్విరాజ్ గోసుకొండ
ఎడిటర్

# హోంగార్డు ఉద్యోగల పేరుతో వసూళ్లు

ఫిర్యాదుతో ఇద్దరు కానిస్టేబుళ్ల అరెస్ట్

**అమరావతి,నవంబర్ 9 (సమ సమాజం):** నిరుద్యోగుల బలహీనతను ఆసరాగా చేసుకున్న ఇద్దరు కానిస్టేబుళ్లు కటకటాల పాలయ్యారు. విజయవాడలోని కృష్ణలంక పీఎస్‌లో విధులు నిర్వర్తిస్తున్న కానిస్టేబుళ్లు సురేశ్, సుబ్బారెడ్డి హోంగార్డు ఉద్యోగాల పేరుతో ఇద్దరు నిరుద్యోగుల నుంచి పెద్దమొత్తంలో డబ్బులు వసూలు చేశారు. సుమారు రూ. 18 లక్షలను బాధితుల నుంచి తీసుకున్న కానిస్టేబుళ్లు చివరకు మొండిచేయి చూపారు. దీంతో బాధితులు పోలీసు ఉన్నతాధికారులను ఆశ్రయించగా ఇద్దరు కానిస్టేబుళ్ల విచారణ జరిపి నిరుద్యోగులను మోసం చేసినందుకు గాను వారిని అరెస్టు చేశారు. కానిస్టేబుళ్లపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసు అధికారులు తెలిపారు.

# 12న రామగుడం ఎరువుల ఫ్యాక్టరీ ప్రారంభం

ప్రధాని రాక..సభ ఏర్పాట్లను పరిశీలించిన బిజెపి నేతలు

తెలంగాణకు వరప్రదాయిని అన్న బిజెపి నేతలు

**రామగుండం,నవంబర్ 9 (సమ సమాజం):** నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అయ్యాక దేశం రూపురేఖలు మారిపోయాయని బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి అన్నారు. గతంలో యూరియా, అమోనియా కోసం రాష్ట్రాలు కేంద్రాన్ని ప్రాధేయపడాల్సిన పరిస్థితి ఉండేదని ఆయన గుర్తు చేశారు. మోడీ ప్రధాని అయ్యాక ఎక్కడికక్కడ పలు రాష్ట్రాల్లో యూరియా, అమోనియా ఉత్పత్తి కర్మాగారాలను ఏర్పాటు చేయించారని చెప్పారు. రామగుండం ఆర్ఎఫ్సీఎల్ లో 12 లక్షల టన్నుల యూరియా, 7 లక్షల 25వేల టన్నుల అమోనియా ఉత్పత్తి జరుగుతుందని తెలిపారు. రామగుండం ఎన్టీపీసీ మైదానంలో ప్రధాని మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. రామగుండం ఆర్ఎఫ్సీఎల్ ద్వారా ఎంతోమంది స్థానికులకు ఉద్యోగ అవకాశాలు దక్కుతాయన్నారు. ఉమ్మడి వరంగల్, ఉమ్మడి ఖమ్మం, ఉమ్మడి కరీంనగర్ జిల్లాల రైతులకు ఈ ఎరువుల కర్మాగారం నుంచి చాలా తక్కువ ధరకే యూరియా, అమోనియా లభిస్తాయన్నారు. ఇది తెలంగాణ రైతులకు వరప్రదాయిని లాంటిదన్నారు. ప్రధాని మోడీ బహిరంగ సభను విజయవంతం చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇక కేంద్ర సహాయ మంత్రి భగవంత్ ఖుబా, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ , బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు వివేక్ వెంకటస్వామి , ఎమ్మెల్యే ఈటల రాజేందర్ సహా పలువురు నాయకులు కలిసి ఈనెల 12న జరగనున్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ ఏర్పాట్లను పరిశీలించారు. బహిరంగ సభ నిర్వహించనున్న ఎన్టీపీసీ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియానికి వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అంతకుముందు వివేక్ వెంకటస్వామి ఇంట్లో బీజేపీ నేతలు సమావేశమయ్యారు. మోడీ పర్యటనకు జరిగిన ఏర్పాట్లపై, సభను విజయవంతం చేసే అంశంపై చర్చించారు. ఈనెల 12న ప్రధాని మోడీ రామగుండం ఎరువుల కర్మాగారాన్ని జాతికి అంకితం చేయనున్నారు. అనంతరం స్థానికంగా జరిగే బహిరంగ సభలో మోడీ ప్రసంగిస్తారు.

# కాళేశ్వరంతో కెసిఆర్ ఫామ్‌హౌజ్ పారుతోంది

బాధిత రైతులకు నష్టపరిహారం నిరాకరణ • పాదయాత్రలో షర్మిల విమర్శలు

**మంచిర్యాల, నవంబర్ 9 (సమ సమాజం):** కాళేశ్వరం ప్రాజెక్టుతో వ్యవసాయానికి చుక్క నీరు ఇవ్వలేదు గానీ వేల ఎకరాలను నీట ముంచారని వైఎస్ఆర్ టీపీ అధినేత్రి వైఎస్ షర్మిల మండిపడ్డారు. జైపూర్ మండలంలో వేల ఎకరాలు నీట మునిగితే బాధిత రైతులకు నష్ట పరిహారం ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. ప్రజలు తాగేందుకు నీరు లేదు గానీ, ఇక్కడ ఉన్న నీళ్లను మాత్రం కేసీఆర్ ఫామ్ హౌజ్‌కు పట్టుకుపోతున్నారని ఆరోపించారు. రైతుల భూములను రాష్ట్ర ప్రభుత్వం అన్యాయంగా లాక్కుంటోందని ఆరోపించారు. టీఆర్ఎస్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బాల్క సుమన్



పై మరోసారి వైఎష్ షర్మిల ఆగ్రహం వ్యక్తం చేశారు. నియోజకవర్గంలో బాల్క సుమన్ చేసిన అభివృద్ధి పనులేమీ లేవన్నారు. నియోజకవర్గంలో శిలాఫలకాలు తప్పా అభివృద్ధి శూన్యం అన్నారు. 'బానిస సుమన్.. శిలాఫలకాల సుమన్' అని వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పరిపాలనలో సింగరేణి సంస్థను పూర్తిగా నిర్వీర్యం చేస్తున్నారని ఆరోపించారు. వైఎస్ షర్మిల చేపట్టిన 'ప్రజా ప్రస్థానం పాదయాత్ర' 3100 కిలోమీటర్ల మైలురాయి దాటింది. మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం పెగడపల్లి గ్రామం వద్ద వైఎస్ఆర్ విగ్రహాన్ని షర్మిల ఆవిష్కరించారు.

# కర్నాటక కాంగ్రెస్ నేత సతీష్ వివాదాస్పద వ్యాఖ్యలు

హిందూ పదం పర్షిన్ మురికికి అర్థం అంటూ వాచాలత్వం

భుగ్గమన్న హిందూసంస్థలు...దిష్టిబొమ్మ దగ్ధం

**బెంగళూరు, నవంబర్ 9 (సమ సమాజం):** కర్ణాటక ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీశ్ జార్కిహోలి చేసిన వివాదాస్పద వ్యాఖ్యలపై హిందూ సంస్థలు భగ్గుమన్నాయి. కర్ణాటక బెళగావిలో బీజేపీ ఆధ్వర్యంలో హిందూ సంస్థల కార్యకర్తలు ఆందోళనకు దిగారు. హిందూ అనే పదం పర్షియన్ భాష నుంచి వచ్చిందని, పర్షియా భాషలో హిందూ పదానికి అత్యంత మురికి అనే అర్థం వస్తుందంటూ సతీశ్ జార్కిహోలి వ్యాఖ్యానించడంపై హిందూ సంస్థలు మండిపడుతున్నాయి. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహిస్తుండగానే సతీశ్ జార్కిహోలి హిందువులను కించపరుస్తూ వ్యాఖ్యానించడం ఎంతవరకూ సబబని భారతీయ జనతా పార్టీ నేతలు ప్రశ్నిస్తున్నారు. సతీశ్ వ్యాఖ్యలపై బీజేపీ నాయకురాలు ఖుష్బూ సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ పార్టీ నేతలను నిలదీశారు.



తొలుత శివరాజ్‌పాటిల్, నేడు సతీశ్ జార్కిహోలి హిందువులను అవమానిస్తున్నారంటూ ఆమె విరుచుకుపడ్డారు. హిందూ ధర్మాన్ని అవమా నించడం ఎంత వరకూ సబబని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత శివరాజ్‌పాటిల్ ఇటీవలే భగవద్గీతలో కూడా జిహాద్ ఉందని వ్యాఖ్యానించారు. తాజాగా సతీశ్ జార్కిహోలి హిందూ అంటే అత్యంత మురికి అని వ్యాఖ్యానించడం కలకలం రేపుతోంది. అయితే తాను చేసిన వ్యాఖ్యల్లో తప్పుంటే నిరూపించాలని, క్షమాపణ చెప్పే ప్రసక్తేలేదని సతీశ్ జార్కిహోలి వ్యాఖ్యానించారు. తన వ్యాఖ్యల్లో తప్పుందని నిరూపిస్తే రాజీనామా చేయడానికి సిద్ధమని సతీశ్ ప్రకటించారు. అయితే వెనక్కు తగ్గే ప్రసక్తే లేదన్నారు. మరోవైపు కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కూడా ఇప్పుటివరకూ సతీశ్‌పై ఎలాంటి చర్యలూ తీసుకోలేదు. దీంతో హిందూ సంస్థలు నిరసనలు పెంచాయి. ఇటు గుజరాత్, హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల వేళ సతీశ్ వ్యాఖ్యలు ప్రకంపనలు రేపుతుండటంతో కాంగ్రెస్ పార్టీ అధిష్టానం చర్యలు తీసుకునే అవకాశం ఉందని రాజకీయ పరిశీలకులు చెబుతున్నారు.

# ప్రేమజంట ఆత్మహత్య కలకలం

రైలుకింద పడి బలవన్మరణం

చెందినట్లుగా గుర్తింపు

**యాదగిరిగుట్ట,నవంబర్ 9(సమ సమాజం):** యాదాద్రి భువనగిరి జిల్లాలోని యాదగిరిగుట్టలో ప్రేమజంట ఆత్మహత్య కలకలం సృష్టించింది. బహుపేట రైల్వే గేటు సమీపంలో రైలు కిందపడి యువజంట బలవన్మరణానికి పాల్పడించింది. గుర్తించిన రైల్వే సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. దీంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతులను భువనగిరి మండలం బస్వాపూర్‌కు చెందిన ఉడుతల గణెళిశ్ (25), నలంద (23)గా గుర్తించారు. కాగా, మృతురాలు నలందకి మూడేండ్ల క్రితం యాదగిరిగుట్టకు చెందిన వ్యక్తితో వివాహమైంది. యాదగిరిగుట్టపై విధులు నిర్వహిస్తున్న అతడు రాత్రి 11 గంటల సమయంలో విధులు ముగించుకుని ఇంటికి వచ్చి చూడగా.. తన భార్య కనిపించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశాడు. అయితే బహుపేట రైల్వే పట్టాల వద్ద మృతదేహాలను గమనించిన రైల్వే సిబ్బంది స్థానిక పోలీసులకు సమాచారం అందించారు. రాత్రి 2.30 గంటల సమయంలో రైలు కిందపడి ఆత్మహత్య చేసుకున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## అక్రమంగా రవాణాచేస్తున్న బియ్యం పట్టివేత

**అమరావతి,నవంబర్ 9(సమ సమాజం):** ఏపీలో అక్రమంగా రవాణా చేస్తున్న బియ్యాన్ని విజిలెన్స్, ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఎన్టీఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం లింగా గ్రామం నుంచి బిక్కవోలుకు 450 బస్తాల్లో సుమారు 23.480 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రవాణా చేస్తుండగా రాజానగరం మండలం దివాన్‌చెరువు సమీపంలో పట్టుకున్నారు. బియ్యం జగ్గయ్యపేట మండలానికి చెందిన జగదీష్ అనే వ్యక్తికి చెందినవిగా గుర్తించిన అధికారులు లారీని, బియ్యాన్ని సీజ్ చేశారు. లారీ డ్రైవర్, యజమాని, బియ్యం యజమాని, సంబంధిత వ్యక్తులపై క్రిమినల్ కేసులు నమోదు చేసేందుకు రాజానగరం పోలీస్ స్టేషన్‌కు సిఫార్సు చేశామని విజిలెన్స్ ఎస్పీ రవికుమార్ తెలిపారు.

# మోడీ రామగుండం రాకపై ఆందోళన

అడ్డుకుని తీరుతామన్న కార్మిక సంఘాల నేతలు

**గోదావరిఖని, నవంబర్ 9 (సమ సమాజం):** ప్రధాని మోదీ రామగుండం పర్యటన పట్ల సర్వత్రా నిరసన వ్యక్తమవుతున్నది. రామగుండం ఎరువుల కర్మాగారం ప్రారంభోత్సవానికి వస్తున్న మోదీని అడ్డుకొని నిరసన తెలుపుతామని స్పష్టం చేశారు. ఏడాది క్రితమే ఉత్పత్తిని ఆరంభించిన రామగుండం ఎరువుల కర్మాగారాన్ని ఇప్పుడు ప్రారంభించడం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తున్న మోదీ.. ఈ నెల 12న రానుండటంతో కార్మికలోకం భగ్గుమంటున్నది. ప్రధానమంత్రిని అడ్డుకుని తీరుతామని జాతీయ కార్మిక సంఘాలైన ఏఐటీయూసీ, సీఐటీయూ, ఐఎన్‌టీయూసీ నాయకులు రుగురు మృతిచెందినట్టుగా తెలిసింది. ప్రమాదంలో మరో ఐదుగురు గాయపడినట్టుగా సమాచారం. భూకంప తీవ్రత కారణంగా సుమారు 8 ఇళ్లు కూలిపోయాయి. భూకంప కేంద్రం దోటి జిల్లాలోని ఖప్తాడ్ నేషనల్ పార్క్‌లో కేంద్రీకృతమై ఉంది. అంతకుముందు.. పశ్చిమ నేపాల్ మంగళవారం రాత్రి 9.07 గంటలకు 5.7 తీవ్రతతో ప్రకంపనలు, రాత్రి 9.56 గంటలకు మరో 4.1 తీవ్రతతో ప్రకంపనలు నమోదయ్యాయి. వరుస భూప్రకంపనల నేపథ్యంలో ప్రజలు భయాందోళన చెందారు. చాలా మంది ప్రజలు ఇళ్లలో నుంచి బయటకు వచ్చి.. రాత్రంతా బిక్కుబిక్కుమంటూ ఆరు బయటే గడిపారు.






## స్థితప్రజ్ఞత అలవాట చేసుకోవాల్సిందే! (ఆధ్యాత్మికం )

**తిరుమల,నవంబర్ 9 (సమ సమాజం):** సుఖ,దుఃఖాలను సమానంగా చూడాలన్న గగీతాచార్యుడి సందేశం అన్ని వేళలా అనుసరణీయం. దీనినే స్త్రిప్రజ్ఞత అంటారు. అంటే దేనికీ చలించనివాడని అర్థం. అటువంటి వ్యక్తి రాగ బంధాలకూ అతీతంగా ఉంటాడని శ్రీకృష్ణుడు చెప్పాడు. సుఖాన్నీ, దుఃఖాన్నీ, లాభాన్నీ, నష్టాన్నీ, జయాన్నీ, పరాజయాన్నీ సమానంగా చూడగలిగితే మనిషి జీవితంలో పొందే ఆనందం అంతాఇంతా కాదు. మానవులందరూ సుఖాన్ని కోరుకుంటారు. కానీ మన జీవితాల్లోకి దుఃఖం అనివార్యంగా వస్తుంది. ఎందుకంటే ఆ రెండూ మనవెంటే ప్రయాణిస్తున్నాయని గుర్తించాలి. సుఖ, దుఃఖాలను అధిగమించి... ముందుకు నడవడం అలవర్చుకోవాలి. మనం ఒకదాన్ని కోరినప్పుడు... దాన్ని అంటిపెట్టుకున్న మరొకటి అనుసరిస్తూ వస్తుంది. మనం సుఃఖాన్ని తప్ప దుఃఖాన్ని కోరుకోం. అహంకారం అనే ఈ ఆటని నడిపించేవి ఆందోళన, క్రోధం. ఆ సంగతి స్థితప్రజ్ఞుడు తెలుసుకుంటాడు. అహంకారాన్ని వదిలించుకుంటాడు. 'స్థితప్రజ్ఞత అంటే బంధాలకు అతీతంగా ఉండడం' అంటే అతీతమైన స్థితికి వెల్లడం అని అర్థం. స్థితప్రజ్ఞుడు భయం నుంచి, క్రోధం నుంచి విముక్తుడవుతాడు. అవి అతనిలో ప్రవేశించడానికి అవకాశం రాదు.

# మొయినాబాద్ ఫామ్‌హౌజ్ కేసు

సిట్ ఏర్పాటు చేతూ ప్రభుత్వం ఉత్తర్వులు • సిపి సివి ఆనందం నేతృత్వంలో సిట్ బృందం

**హైదరాబాద్, నవంబర్ 9 (సమ సమాజం):** టిఆర్ఎస్ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారంపై తెలంగాణ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది. హైదపాబాద్ పోలీస్ కమిషనర్ సివి ఆనంద్ ఆధ్వర్యంలో సిట్ ఏర్పాటయ్యింది. హైదరాబాద్ శివారుల్లోని ఫామ్‌హౌస్‌లో టీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యేల కొనుగోలు వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది. ఈ నేపథ్యంలోనే తాజాగా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్యేల కొనుగోలు కేసు దర్యాప్తు కోసం హైదరాబాద్ సీపీ ఆనంద్ నేతృత్వంలో సిట్ ఏర్పాటు చేసింది ప్రభుత్వం. ఇందుకుగాను ప్రభుత్వం అధికారిక ఉత్తర్వులు జారీ చేసింది. ఈ స్పెషల్ ఇన్వెస్టిగేషన్ టీమ్‌లో నల్గొండ ఎస్పీ రాజేశ్వరి, సైబరాబాద్ క్రైమ్స్ డీసీపీ కమలేశ్వర్, నారాయణపేట ఎస్పీ వెంకటేశ్వర్లు, రాజేంద్రనగర్ ఏసీపీ గంగాధర్ సభ్యులుగా ఉండనున్నారు.



ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో ఇంకా ఎన్నో విషయాలు వెలుగులోకి రావాలన్న అవసరం ఉందని రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం హైకోర్టుకు వివరించిన విషయం తెలిసిందే. ఈ కేసులో జరిగిన మొత్తం తతంగంపై విచారణ జరిపేందుకే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. టీఆర్ఎస్ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డికి రూ. 100 కోట్లు ఆఫర్ ఎవరు ఇచ్చారన్న కోణంలో దర్యాప్తు సాగనున్నట్లు సమాచారం. ఆర్థిక వనరులు ఎక్కడి నుంచి వస్తాయన్న కోణంలోనూ దర్యాప్తు చేపట్టనున్నారు. అంతేకాకుండా ఎమ్మెల్యేల కొనుగోలు కేసులో నిందితుల ఉన్న ముగ్గురు నకిలీ ఆధార్ కార్డులు, డ్రైవింగ్ లైసెన్స్‌లు ఎలా సృష్టించారన్న దానిపై కూడా విచారణ జరపనున్నారు. ఈ ముగ్గురు ఎవరి ప్రోత్సాహంతో ఈ చర్యకు పూనుకున్నారన్న దిశగా కూడా విచారణ చేపట్టనున్నారు. ఇదిలా ఉంటే తెలంగాణ వ్యాప్తంగా తీవ్ర సంచలనం రేపిన ఈ కేసుపై ఉన్న స్టేను బుధవారం హైకోర్ట్ స్టే ఎత్తివేసిన విషయం తెలిసిందే. మరి తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ సిట్ కేసును ఎలాంటి మలుపు తిప్పుతుందో చూడాలి.

# విశాఖ స్టీల్ ప్లాంట్ వద్ద తీవ్ర ఉద్రిక్తత

(మొదటి పేజీ తరువాయి..) విశాఖ ఉక్కును కాపాడాలంటూ కార్మికులు ఆందోళన నిర్వహించారు. ఈ సమయంలో కార్మికులు, ఉద్యోగులు డప్పు వాయిస్తూ.. గో బ్యాక్ మోడీ అంటూ నినాదాలు చేశారు. దీంతో ఆందోళనకారులను అడ్డుకున్న పోలీసులు వారిని అక్కడి నుంచి తరలించారు. అఖిలపక్ష కార్మిక సంఘాలు చేపట్టిన భారీ ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. ర్యాలీ ప్రారంభానికి ముందుగానే కూర్మన్నపాలెం గేట్ వద్ద పోలీసులు భారీగా మోహరించారు. అక్కడే ప్లకార్డులతో నిరసన తెలియజేస్తున్న కార్మికులను అడ్డగించారు. జివిఎంసి వరకూ ర్యాలీగా వచ్చి బహిరంగ సభ నిర్వహించాలని అఖిల పక్ష కార్మిక సంఘాలు ఇది వరకే నిర్ణయించగా ప్రభుత్వం అడ్డుకుంటోందని ప్రజలు, కార్మికులు తీవ్రంగా వ్యతిరేకత వ్యక్తం చేస్తున్నారు. మోడీ భజన మాని.. ఎ÷-లాంట్ ని రక్షించాలని ఉత్తరాంధ్ర అభివఅద్ధికి జగన్ తోడ్పాడాలంటూ కార్మికులు ముక్త కంఠంతో నినాదాలు చేసి హోరెత్తించారు. బైక్ ర్యాలీని పోలీసులు అడ్డుకోవడంతో కార్మికులు పాదయాత్రగా బయలుదేరారు. మంగళవారం ఎన్ఎడి కొత్త రోడ్డు వరకే బైక్ ర్యాలీ నిర్వహించు కోవచ్చునని పోలీసులు అనుమతినిచ్చారు. ఈ రోజు ఆ అనుమతిని రద్దు చేశారు. దీంతో కార్మికులంతా మూడు బృందాలుగా ఏర్పడి పాదయాత్ర చేపట్టారు. గాజువాక పోలీస్ స్టేషన్ దగ్గరకు వచ్చేసరికి పోలీసులు కార్మికుల పాదయాత్రపై విరుచుకుపడ్డారు. స్టీల్ ఎ÷-లాంట్ ఉద్యోగులను రోప్లతో అడ్డుకున్నారు. కొంతమందిని లాగి, లాగి, ఈడ్చి వ్యాన్లలో ఎక్కించి బలవంతపు అరెస్టులు చేశారు. దాదాపు 500మంది అఖిలపక్ష కార్మిక సంఘాల నాయకులను అరెస్టు చేశారు. వేలాదిమంది కార్మికులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్లకు తరలించారు. నేతలు మాట్లాడుతూ ... పోలీసులతో ఉద్యమాన్ని అణచివేయలేరని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం స్టీల్ ఎ÷-లాంట్ ప్రైవేటీకరణ నుంచి కాపాడకపోగా స్టీల్ ఉద్యోగులపైన రోప్లతో అడ్డుకోవడం దుర్మార్గమన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ నెల 11, 12 తేదీలలో విశాఖలో పర్యటించనున్నారు. ఈ సందర్భంగా.. విశాఖ ఉక్కు పరిరక్షణ కోసం రాష్ట్రంలోని అన్ని పార్టీలూ ప్రధానమంత్రి మోడీకి విజ్ఞప్తి చేయాలని విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నిర్ణయించి పలు నిరసన కార్యక్రమాలు చేపట్టింది.విశాఖ స్టీల్ప్లాంట్ ప్రయివేటీకరణను వ్యతిరేకిస్తూ విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యాన కూర్మన్నపాలెంలోని స్టీల్ప్లాంట్ ఆర్చి వద్ద చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారంతో 636వ రోజుకు చేరుకున్నాయి. ఈక్రమంలో.. ప్రధాని విశాఖకు రానున్న వేళ.. ఉక్కు ప్రైవేటీకరణ అంశాన్ని ప్రధాని మోడీ దఅష్టికి తీసుకెళ్లేందుకు బుధవారం కూర్మన్నపాలెం కూడలి నుంచి నగరంలోని జివిఎంసి గాంధీ విగ్రహం వరకు భారీ బైక్ ర్యాలీకి ఉక్కు కార్మిక వర్గం పోరాట కమిటీ పిలుపునిచ్చింది. స్టీల్ ప్లాంట్కు వెళ్లే అన్ని రహదారులపైనా ప్లకార్డులు, ఫ్లెక్సీలతో ప్రచారం చేపట్టారు. విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ సమావేశంలో తీర్మానాల మేరకు స్టీల్ఎ÷-లాంట్ లోపల అన్ని విభాగాల్లోనూ సమావేశాలు ఏర్పాటు చేసి ప్రచారం చేశారు. మోడీ పర్యటన సందర్భంగా జరుగుతున్న ఈ నిరసన కార్యక్రమాలకు వేలాదిమందిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. విశాఖ స్టీల్ ఎ÷-లాంట్ ప్రభుత్వ రంగంలోనే కొనసాగిస్తున్నట్లు ఈ పర్యటనలో మోడీ ప్రకటన చేయాలని ఉక్కు కార్మిక సంఘం నేతలు, పోరాట కమిటీ నాయకులు విజ్ఞప్తి చేశారు. కార్మిక నేతలు నేతలు మాట్లాడుతూ .. కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు సమకూర్చుకునేందుకు ఇతర రాష్ట్రాల్లో పార్టీలకతీతంగా పనిచేసే ఒరవడి ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్లో మాత్రం పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలోని పార్టీలు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా పనిచేస్తున్నాయని పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధికి అన్ని పార్టీలు కలిసి పనిచేయకపోవడం వల్ల ఇప్పటికే భారీ మూల్యం చెల్లించుకున్నామని తెలిపారు. విశాఖ ఉక్కు విషయంలో అలాంటి తప్పు జరగకుండా అన్ని పార్టీలు ప్రధాని దృష్టికి తీసుకెళ్లాలని, తద్వారా ప్రభుత్వ రంగంలో కొనసాగించేందుకు కృషి చేయాలని కోరారు. వామపక్షాలు తప్ప రాష్ట్రంలో ఉన్న అన్ని పార్టీలూ బిజెపి కి అనుకూలంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. ఈనెల 11న కూర్మన్నపాలెం జంక్షన్లో నిరసన తెలుపుతామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో పోరాట కమిటీ నాయకులు అయోధ్యరామ్, నీరుకొండ రామచంద్రరావు, రామ్మోహన్కుమార్, అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# ప్రమాణం చేయించిన రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



(మొదటి పేజీ తరువాయి..) చంద్రచూడ్ చేశారు. 1998లో బాంబే హైకోర్టులో ఆయన సీనియర్ అడ్వకేట్గా నమోదు అయ్యారు. పౌర, మత, భాషాపరమైన హక్కులతో పాటు అనేక కేసుల్లో ఆయన వాదించారు. 2000, మార్చి 29న బాంబే హైకోర్టులో అదనపు జడ్జిగా నియమితులయ్యారు. 2013, అక్టోబర్ 31న ఆయన అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్గా అపాయింట్ అయ్యారు. 2016, మే 13వ తేదీన సుప్రీంకోర్టు జడ్జిగా వచ్చారు. యోధ్య, శబరిమల, సెక్షన్ 377, గర్భవిచ్ఛిత్తి, ఆధార్ చట్టాన్ని మనీ బిల్లుగా ఆమోదించడం వంటి చారిత్రక కేసుల్లో జస్టిస్ డి.వై. చంద్రచూడ్ భాగస్వాములయ్యారు. సుప్రీంకోర్టు కంటే ముందు అలహాబాద్, ముంబయి హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ డి.వై. చంద్రచూడ్ పనిచేశారు. 2016 మే 13న సుప్రీంకోర్టు న్యాయమూర్తిగా ఆయన పదోన్నతి పొందారు. 1998-2000 మధ్య అదనపు సొలిసిటర్ జనరల్గానూ బాధ్యతలు నిర్వర్తించారు. సిజెఐ ప్రమాణస్వీకార కార్యక్రమానికి ఉపరాష్ట్రపతి జగదీప్ ధంకర్, లోక్సభ స్పీకర్ ఓంబిర్లా, కేంద్రమంత్రులు అమిత్షా, రాజ్నాథ్సింగ్, పీయూష్ గోయల్, కిరణ్రిజిజు తదితరులు హాజరయ్యారు.

# రాజమండ్రి రైల్వేస్టేషన్ వద్ద పట్టాలు తప్పిన గూడ్స్

(మొదటి పేజీ తరువాయి..)సమాచారం తెలుసుకున్న రైల్వే అధికారులు ఘటన స్థలానికి చేరుకుని భోగిని పట్టాలపై నుంచి తొలగించేందుకు చర్యలు చేపట్టారు. రాజమండ్రి రైల్వే స్టేషన్ దగ్గర్లో గూడ్స్ రైలు పట్టాలు తప్పింది. దీంతో ఈ మార్గంలో ఒకే ట్రాక్ పై రైళ్ల రాకపోకలు కొనసాగుతున్నాయి. గూడ్స్ ట్రైన్ పట్టాలు తప్పడంతో 9 రైళ్లు రద్దు అయ్యాయి. విజయవాడ నుంచి లింగపల్లి వెళ్లే రైలు రెండు గంటలు ఆలస్యంగా నడుస్తోంది. ఒకే ట్రాక్ పై రాకపోకల కారణంగా మరికొన్ని ట్రైన్ సర్వీసులు కూడా ఆలస్యంగా నడవనున్నట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. విజయవాడ - విశాఖ,గుంటూరు - విశాఖ, విజయవాడ, విజయవాడ-విశాఖ-విజయవాడ, విజయవాడ - గుంటూరు, కాకినాడ పోర్టు - విజయవాడ,పై రైళ్లు పూర్తిగా రద్దవ్వగా.. విజయవాడ - రాజ మహేంద్రవరం, కాకినాడ పోర్టు - విజయవాడ రైళ్లు పాక్షికంగా రద్దయ్యాయి.

# గవర్నర్ సందేహాలు నివృత్తి చేస్తాం: సబిత

(మొదటి పేజీ తరువాయి..) మాట్లాడుతున్నానని తెలిపారు. నిజాం కాలేజీలో చదువుతున్న అమ్మాయిలను పిలిచి మాట్లాడి న్యాయం చేస్తాను అని సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నిజాం కాలేజీకి అనుబంధంగా నూతనంగా నిర్మించిన హాస్టల్ భవనాన్ని పీజీ విద్యార్థులకు కేటాయించడంతో యూజీ విద్యార్థినులు ఆందోళనకు దిగారు. గత నాలుగైదు రోజుల నుంచి యూజీ విద్యార్థులు ఆందోళన బాట పట్టారు. ఈ నేపథ్యంలో మంత్రి కేటీఆర్ ట్విట్టర్ వేదికగా స్పందించారు. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించాలని మంత్రి సబితను కేటీఆర్ ఆదేశించిన సంగతి తెలిసిందే.

# రసాయన పరిశ్రమ తరలించాలని దీక్ష




(మొదటి పేజీ తరువాయి..) వచ్చారు. తాజాగా కొండమడుగు గ్రామస్థుల దీక్షా శిబిరానికి హాజరై సంఘీభావం తెలిపారు. కంపెనీ తమ మిషనరీని తొలగించాల్సిందేనని డిమాండ్ చేసిన వెంకట్ రెడ్డి.. కంపెనీ యాజమాన్యానికి రేపు ఉదయం 10 గంటల వరకు సమయం ఇచ్చారు.

# కొనసాగిన నిజాం విద్యార్థినుల ఆందోళన

**హైదరాబాద్, నవంబర్ 9 (సమ సమాజం):** నిజాంకాలేజీలో విద్యార్థినుల ఆందోళన కొనసాగుతోంది. హాస్టల్ బిల్డింగ్ కేటాయించాలంటూ ప్లకార్డులు పట్టుకుని ధర్నా చేశారు. కొత్తగా నిర్మించిన హాస్టల్ బిల్డింగ్ పీజీ విద్యార్థినులకు ఇవ్వడంపై నిరసన తెలియజేశారు. దూరప్రాంతాల నుంచి వచ్చే డిగ్రీ విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం లేకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమస్యను తక్షణమే పరిష్కరించాలని మంత్రి సబితా ఇంద్రారెడ్డికి, నిన్న మంత్రి కేటీఆర్ ట్వీట్ చేశారు. త్వరలో పరిష్కరిస్తామని మంత్రి కేటీఆర్ కు విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి రీట్వీట్ చేశారు. విద్యార్థినుల హాస్టల్ బిల్డింగ్ సమస్యపై ఇవాళ నిజాం కాలేజీ ప్రిన్సిపాల్ తో మంత్రి సబితా ఇంద్రారెడ్డి సమావేశం కానున్నారు. లిఖితపూర్వకంగా హామీ ఇచ్చి తమను కూడా చర్చలకు ఆహ్వానించాలని విద్యార్థినులు డిమాండ్ చేస్తున్నారు. విద్యార్థినుల నిరసనకు పలు విద్యార్థి సంఘాలు మద్ధతు తెలిపాయి.

# హారికకు ఎమ్మెల్సీ కవిత భరోసా



(మొదటి పేజీ తరువాయి..) మీడియా కథనాల ద్వారా తెలుసుకున్న కవిత తక్షణమే స్పందించారు. నిజామాబాద్ పర్యటన సందర్భంగా హారికను కలిసిన ఆమె ఎంబీబీఎస్ కోర్సును పూర్తి చేయడానికి అయ్యే ఖర్చును తానే భరిస్తానని చెప్పారు. మొదటి ఏడాదికి సంబంధించి కాలేజీ ఫీజుని చెక్కు రూపంలో అందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. చదువుకోవాలన్న ఆకాంక్ష, తపన ఉంటే ప్రపంచంలోని ఏ శక్తి అడ్డుకోలేదన్నారు. చదువుకు పేదరికం అడ్డుకాదని హారిక నిరూపించారని తెలిపారు. తనకున్న వనరులన్నీ సద్వినియోగం చేసుకొని ఎంబీబీఎస్ సీటు తెచ్చుకోవడం సంతోషకరమని అన్నారు. విద్యార్థులంతా హారికను స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. తాను ఎంబీబీఎస్లో రాణించి , వైద్యురాలిగా సమాజా నికి సేవలు అందించాలని ఆకాంక్షించారు. కాగా, కవిత తన చదువుకు ఆర్థికంగా అండగా నిలిచినందుకు హారికతోపాటు ఆమె కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తంచేశారు. చెక్కు అందుకుంటున్న సమయంలో భావోద్వాగానికి లోనయ్యారు. తాను బాగాచదువుకొని తనవంతుగా సమాజానికి తోడ్పాటునందిస్తానని హారిక అన్నారు.

# ఎట్టకేలకు రాజాసింగ్కు బెయిల్

(మొదటి పేజీ తరువాయి..) కేసులు మత విద్వేషాలు రెచ్చగొట్టేలా చేసిన కేసులు ఉన్నాయని కోర్టుకు వివరించారు. ఈ సమయంలో రాజసింగ్ బయటికి వస్తే లా ఆర్డర్ సమస్య తలెత్తుతుందన్నారు. గతంలో రాజసింగ్ చేసిన వ్యాఖ్యలతో హైదరాబాద్లో ఓ వర్గం వారు నిరసనలు తెలియజేశారని ఏజీ హైకోర్టుకు గుర్తు చేశారు. ఎమ్మెల్యే రాజసింగ్ పై పీడీ యాక్ట్ పెట్టడం సరైనదేనని అడ్వకేట్ జనరల్ బిస్ ప్రసాద్ వాదించారు. మరోవైపు ఎమ్మెల్యే రాజాసింగ్ను అక్రమంగా అరెస్ట్ చేశారని పిటిషనర్ తరపు న్యాయవాది రవి చందర్ వాదించారు. రాజాసింగ్ ఏ మతాన్నీ కించపరిచలేదని, ఏ మతాన్ని టార్గెట్ చేయలేదని వివరించారు. కేవలం బాల్య వివాహం అనే ఒక నాటకాన్ని మాత్రమే ప్రజెంట్ చేసాడని చెప్పారు. మహమ్మద్ ప్రవక్త అనే పదాన్ని ఎక్కడ కూడా రాజాసింగ్ ప్రస్తావించలేదని స్పష్టం చేశారు. రాజకీయ కక్ష తోనే రాజాసింగ్పై పిడి యాక్ట్ నమోదు చేశారని చెప్పారు. నాంపల్లి కోర్టు రీమాండ్ చెల్లదని రిజెక్ట్ చేసిందని, అందుకే పీడీ యాక్ట్ను పోలీసులు నమోదు చేశారని రవి చందర్ కోర్టుకు తెలిపారు. వివాదాస్పద వ్యాఖ్యలు చేశారనే అభియోగాలతో సెప్టెంబర్ 2 న రాజాసింగ్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. ఈ పరిణామం జరిగిన మూడు రోజులకే సెప్టెంబర్ 5న ఆయనపై పోలీసులు పీడీ యాక్టు ప్రయోగించారు. చర్లపల్లి జైలుకు తరలించారు. అప్పటి నుంచి.. అంటే దాదాపు రెండు నెలలుగా రాజాసింగ్ జైల్లోనే ఉంటున్నారు. ఆయనపై సస్పెన్షన్ ను ఎత్తేయాలంటూ బీజేపీలోని సెకండ్ క్యాడర్, హిందుత్వ అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు చేపట్టారు. చివరకు బీజేపీ జాతీయ నేతలు, కేంద్ర మంత్రులు రాష్ట్ర పర్యటనకు వచ్చిన సందర్భంలో కూడా వారి ముందు రాజాసింగ్ అభిమానులు, బీజేపీ కార్యకర్తలు, పలు హిందూ సంఘాలు నిరసనలకు దిగారు. రాజాసింగ్ ను బీజేపీ సస్పెండ్ చేయడంతో ప్రజలు, హిందుత్వవాదులు, పార్టీ క్యాడర్ లోకి తప్పుడు సంకేతాలు వెళ్లాయనే అభిప్రాయం వ్యక్తమైంది. రాజాసింగ్ పై విధించిన సస్పెన్షన్ ను ఎత్తేసే అంశంపై రాబోయే రెండు, మూడు రోజుల్లో బీజేపీ హైకమాండ్ తన నిర్ణయాన్ని ప్రకటించనున్నట్లు తెలుస్తోంది. రెండు రోజుల కిందటే రాజాసింగ్ భార్య ఉషాబాయీ బీజేపీ స్టేట్ ఆఫీసుకు వచ్చి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ ని కలిసి దీనిపై చర్చించి వెళ్లారు. ఇక సస్పెన్షన్ పై బీజేపీ షోకాజ్ నోటీసు ఇవ్వగా.. దీనికి రాజాసింగ్ ఇది వరకే వివరణ ఇస్తూ లేఖ రాశారు. దీనిపై క్రమశిక్షణ సంఘం సంతృప్తిని వ్యక్తం చేసినట్లు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. కమెడియన్ మునావర్ ఫారుఖీపై తాను చేసిన వ్యాఖ్యలను సమర్థించు కుంటూనే.. మహ్మద్ ప్రవక్తపై వివాదస్పద వ్యాఖ్యలు ఏమీ చేయలేదని, పైగా హిందూ ధర్మరక్షణ కోసం తాను పోరాడుతున్నందుకు ఎంఐఎం, టీఆర్ఎస్ కుట్ర పన్ని తనపై తప్పుడు కేసులు బనాయించాయని రాజాసింగ్ క్రమశిక్షణ సంఘానికి ఇచ్చిన వివరణలో రాజాసింగ్ పేర్కొన్నారు. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ సైతం రాజాసింగ్ విషయంలో మొదటినుంచీ పూర్తి సానుకూలంగా ఉన్నారు. దీంతో పాటు జైలు నుంచి రాజాసింగ్ ను బయటకు తెచ్చేందుకు న్యాయపరమైన సాయం కూడా అందించారు. రాజాసింగ్ ను పీడీ యాక్ట్ నుంచి బయటకు రప్పించేందుకు బీజేపీ ఎమ్మెల్యే రఘునందన్ రావు, మాజీ ఎమ్మెల్సీ రాంచందర్ రావులు తమ వంతు ప్రయత్నాలు చేసారు.

# ప్రత్యేక తెలంగాణలో నిరుద్యోగులకు దగా

(మొదటి పేజీ తరువాయి..) నిరుద్యగో సమస్య తీర్చకపోగా కొత్తగా సమస్యలు వస్తున్నాయని అన్నారు. ఈ మేరకు టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సీఎం కేసీఆర్కు బహిరంగ లేఖ రాశారు. పోలీసు రిక్రూట్ మంట్ బోర్డు నిర్వహించిన పరీక్షలో ఈడబ్ల్యూఎస్ కోటా వారికి జరుగుతున్న అన్యాయం గురించి ఆయన లేఖలో వివరించారు. టీఆర్ఎస్ పాలనలో నిరుద్యోగులకు తీవ్ర నిరాశే మిగిలిందన్నారు. ఇదిగో నోటిఫికేషన్లు, అదిగో నోటిఫికేషన్లు అని ఊరించడం తప్ప ఉద్యోగాలు భర్తీ చేసింది లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు ఆగష్టు.. 2022లో నిర్వహించి ఎస్సై, కానిస్టేబుల్ పరీక్షలతో నిరుద్యోగులు కొంత ఉరట చెందారన్నారు. ఎంతో ఆశతో దరఖాస్తు చేసుకుని ప్రిలిమినరీ పరీక్ష రాశారని.. నోటిఫికేషన్ జారీ సమయం లో ప్రాథమిక పరీక్షలో అందరికీ 60 మార్కులు కనీస అర్హతగా నిర్ణయించారని చెప్పుకొచ్చారు. పరీక్ష ముగిసిన తర్వాత ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు 20 శాతం, బీసీ అభ్యర్థులకు 25 శాతం కట్ ఆఫ్ మార్కులుగా నిర్ణయించారని అయితే... ఈడ్ల్యూఎస్ అభ్యర్థుల కటాఫ్ మార్కులను మాత్రం నిర్ణయించలేదని రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. అసలు ఈడబ్ల్యూఎస్ కోటానే పరిగణనలోకి తీసుకోలేదని రేవంత్ ఆరోపించారు. సుప్రీంకోర్టు తాజా తీర్పు ప్రకారం చూసినా ఇది అన్యాయం అని అన్నారు. ఈ రిజర్వేషన్లను పరిగణనలోకి తీసుకోకపోవడం వల్ల.. సుమారు 15వేల మంది అభ్యర్థులు నష్టపోతున్నారున్నారు. ప్రిలిమినరీ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు తమ సర్టిఫికేట్లతో ఫిజికల్ టెస్టు కోసం దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది. దానికి నవంబర్ 10 చివరి తేదీ అని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో నష్టపోతున్న అభ్యర్థులు ఈ విషయాన్ని తన దృష్టికి తెచ్చి న్యాయం చేయాల్సిందిగా కోరారని ఆయన చెప్పారు. ఇందులో ఎలాంటి వివాదమూ లేదన్నారు. పైగా సుప్రీం కోర్టు తాజా తీర్పుకు అనుగుణంగా నిర్ణయం చేయడం ప్రభుత్వ బాధ్యత అని రేవంత్ పేర్కొన్నారు. పోలీసు రిక్రూట్ మెంట్ బోర్డు నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్ష ఫలితాల్లో.. ఈడ్ల్యూఎస్ కోటాను నిర్ణయించి తక్షణం ఉత్తర్వ్యులు జారీ చేయాలని రేవంత్ రెడ్డి డిమాండ్ చేశారు.

# టీవీ ఛానళ్ల ప్రసారాలపై కొత్త మార్గదర్శకాలు

## కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర

**న్యూఢిల్లీ, నవంబర్ 9 (సమ సమాజం):** దేశంలో టీవీ ఛానళ్ల అప్ లింకింగ్, డౌన్ లింకింగ్ కు సంబంధించిన మార్గదర్శకాలకు కేంద్ర ప్రభుత్వం ఆమోద ముద్ర వేసింది. కొత్త మార్గదర్శకాలు టీవీ ఛానళ్ల సమ్మతిని సులభతరం చేస్తాయని ఇన్ఫర్మేషన్ బ్యూరో సెక్రెటరీ అపూర్వ చంద్ర అన్నారు. ఈవెంట్ల ప్రత్యక్ష ప్రసారానికి ముందస్తు అనుమతి లేదని స్పష్టం చేశారు. భారతీయ టెలిపోర్ట్లు విదేశీ ఛానళ్లను అప్లింక్ చేయొచ్చన్నారు. జాతీయ, ప్రజా ప్రయోజనాలలో కంటెంట్ను ప్రసారం చేయాల్సిన బాధ్యత ఉందన్నారు. 11 సంవత్సరాల తర్వాత కొత్త మార్గదర్శకాలను విడుదల చేశామని తెలిపారు. కేంద్ర మంత్రివర్గం ఆమోదం తీసుకున్నాక ఈ కొత్త నిబంధనలను తీసుకొచ్చామని అపూర్వ చంద్ర వెల్లడించారు. టీవీ రంగంలో వ్యాపారాన్ని సులభతరం చేసే విషయంలో తాము అనేక మెరుగుదలలు చేశామన్నారు. జాతీయ ప్రాముఖ్యత లేదా జాతీయ ఆసక్తి ఉన్న విషయాల కోసం 30 నిమిషాల స్లాట్ ఇవ్వాలనే నిబంధనను తీసుకొచ్చామని తెలిపారు. మహిళా సాధికారత, వ్యవసాయం, బోధన వంటి విభాగాల్లో 7 నుంచి 8 థీమ్లు ఇచ్చామని వివరించారు.

# ప్రధాని పర్యటనను అడ్డుకునే కుట్రలు

(మొదటి పేజీ తరువాయి..) బాటలు వేస్తున్నారని చెప్పారు. ఈ నెల 11,12 తేదీల్లో మోడీ ఏపీ, తెలంగాణ రాష్ట్రాల్లో పర్యటిస్తారని ఇందులో భాగంగా రామగుండం ఎరువుల ఫ్యాక్టరీని ప్రారంభిస్తారని ప్రకటించారు. రాష్ట్ర ప్రజల ఆకాంక్షలను ముఖ్యమంత్రి కేసీఆర్ అడ్డుకుంటు న్నారని లక్ష్మణ్ ఆరోపించారు. తెలంగాణ ద్రోహులకు ఆయన పెద్ద పీట వేస్తున్నారని విమర్శించారు. మునుగోడు ఎన్నికల్లో టీఆర్ఎస్ వందలకోట్లు ఖర్చు పెట్టి గెలిచిందని లక్ష్మణ్ ఆరోపించారు. కేసీఆర్ కనుసన్నల్లోనే కామేడ్లు పనిచేస్తున్నారన్న ఆయన.. రాష్ట్రంలో కుటుంబ, అవినీతి పాలనను ఎదుర్కొనే సామర్థ్యం బీజేపీకి ఉందని ధీమా వ్యక్తం చేశారు. మోడీ ఎరువుల కర్మాగారం ఓపెన్ చేస్తే కేసీఆర్ కు కడుపు మంట ఎందుకని లక్ష్మణ్ ప్రశ్నించారు. రైతు ఆత్మహత్యల్లో తెలంగాణ నాల్గో స్థానంలో ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రాన్ని విత్తన భాండాగారంగా మారుస్తామన్న కేసీఆర్.. కనీసం ఫసల్ బీమా పథకం కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. కాళేశ్వరాన్ని అభాసుపాలు చేసిన ఆయన.. రూ.30వేల కోట్ల ప్రాజెక్టు అంచనాను రూ.1,20,000కోట్లకు పెంచిన ఘనత దక్కించుకు న్నారని అన్నారు. మిషన్ కాకతీయ ప్రాజెక్టు కేసీఆర్ కు కమిషన్ కాకతీయగా మారిందని విమర్శించారు. ఇంటికో ఉద్యోగమిస్తామన్న టీఆర్ఎస్ ప్రభుత్వం ఊరికో ఉద్యోగం కూడా ఇవ్వడం లేదని లక్ష్మణ్ ఫైర్ అయ్యారు.

# బిల్లుల కోసం సర్పంచ్ల ఆందోళన

## కరీంనగర్ కలెక్టరేట్ ముందు ధర్నా



**కరీంనగర్, నవంబర్ 9 (సమ సమాజం):** కరీంనగర్ జిల్లా కలెక్టర్ చాంబర్ ఎదుట సర్పంచులు ఆందోళనకు దిగారు. గ్రామ పంచాయతీలకు రావాల్సిన పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కలెక్టర్ వచ్చి తమ సమస్యలను వినాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలియజేశారు. పెండింగ్ బిల్లులు రాకపోవడంతో తామంతా అప్పుల పాలవుతున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంతో పాటు కేంద్రం కూడా తమకు నిధులు ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామ ఉప సర్పంచుల చెక్ పవర్ ను కూడా రద్దు చేయాలని సర్పంచులు డిమాండ్ చేశారు. మూడు నెలలుగా రాష్ట్ర ప్రభుత్వ బిల్లులు, ఏడు నెలలుగా కేంద్ర ప్రభుత్వ బిల్లులు రాలేదని చెబుతున్నారు. తమ సమస్యలను పరిష్కరించకపోతే సచివాలయాన్ని ముట్టడిస్తామని సర్పంచులు హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో టీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ ఇతర పార్టీల సర్పంచులు కూడా పాల్గొన్నారు

# ప్రగతిభవన్..రాజ్భవన్ మధ్య రాజుకున్న నిప్పు

**హైదరాబాద్, నవంబర్ 9 (సమ సమాజం):** కేసీఆర్ ప్రభుత్వంపై గవర్నర్ తమిళిసై మరోసారి విరుచుకుపడ్డారు. రాజ్భవన్.. ప్రగతి భవన్ కాదని, ఫామ్ హౌస్ కేసులో రాజ్భవన్ను ఇరికించాలని చూశారని ఆరోపించారు. గతంలో తుషార్ రాజ్భవన్లో ఏడీసీగా పనిచేశారని, తుషార్ పేరును ఉద్దేశపూర్వకంగానే తీసుకొచ్చారని విమర్శించారు. ఏ విషయంపై అయినా మాట్లాడేందుకు సిద్ధమని తమిళిసై స్పష్టం చేశారు. తపై దుష్ప్రచారం చేస్తున్నారని దుయ్యబట్టారు. తన ఫోన్ ట్యాప్ అవుతున్నట్టు అనుమానం ఉందని గవర్నర్ తమిళిసై ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం నుంచి కొన్ని బిల్లులు వచ్చాయని గవర్నర్ తమిళిసై తెలిపారు. ఒక్కొక్క బిల్లును సమగ్రంగా పరిశీలిస్తున్నానని, కానీ ఈ లోపే తప్పుడు ప్రచారం జరిగిందని చెప్పారు. బుధవారం గవర్నర్ మీడియాతో మాట్లాడుతూ రిక్రూట్మెంట్ బిల్లుపై ప్రభుత్వాన్ని క్లారిఫికేషన్ కోరానని, కానీ రిక్రూట్మెంట్ను అడ్డుకుంటున్నట్లుగా ప్రచారం జరిగిందని తెలిపారు. కామన్ రిక్రూట్మెంట్ బోర్డ్ బిల్లుకే తొలి ప్రాధన్యత ఇచ్చానని పేర్కొన్నారు. ప్రభుత్వంపై గవర్నర్ ప్రశ్నల వర్షం కురిపించారు. కొత్తగా రిక్రూట్మెంట్ బోర్డు ఎందుకు అన్నదే నా ప్రశ్న?.. 8 ఏళ్లుగా అనేక వీసీ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అన్ని యూనివర్సిటీల వీసీలతో మాట్లాడాను. ఆ తర్వాత డీటైల్డ్ రిపోర్ట్ రూపొందించి ప్రభుత్వానికి పంపా. కొత్త రిక్రూట్మెంట్ బోర్డు ఏర్పాటుతో ఎలాంటి ఇబ్బందులు వస్తాయి?.. యూజీసీ నిబంధనలకు లోబడి ఉంటుందా?.. లీగల్గా ఇబ్బందులు వస్తే ఏంటి పరిస్థితి... మళ్లీ నియమాకాలు ఉంటాయా?.. బోర్డు ఏర్పాటులో ఎలాంటి ప్రోటోకాల్ పాటిస్తారు?.. మంత్రి సమాచారం రాలేదని చెప్పడం ఆశ్చర్యంగా ఉంది. రాజ్భవన్.. ప్రగతి భవన్ కాదు. విద్యార్థులు ఎవరైనా నేరుగా రాజ్భవన్ రావచ్చని తమిళిసై ప్రకటించారు. ప్రభుత్వం, గవర్నర్ మధ్య అగ్గి మరింత రాజుకుంది. యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లు విషయంలో తాజాగా వివాదం మొదలైంది. ఈ బిల్లుపై చర్చించడానికి నేరుగా విద్యా శాఖ మంత్రి రాజ్భవన్కు రావాలని గవర్నర్ తమిళిసై ప్రభుత్వానికి లేఖ రాశారు. దానిని నేరుగా సీఎం ముఖ్య కార్యదర్శికి పంపారు. దీనిపై ముఖ్యమంత్రి కేసీఆర్ ఎలా స్పందిస్తారనే అంశం ఇప్పుడు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశమైంది. రాష్ట్రంలోని అన్ని యూనివర్సిటీల్లో ఏళ్ల తరబడి పెద్ద ఎత్తున పోస్టులు భర్తీ కాకుండా మిగిలిపోయాయి. దాంతో, వీటి భర్తీ కోసం రాష్ట్ర ప్రభుత్వం కామన్ రిక్రూట్మెంట్ బోర్డును ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. ఈ బోర్డుకు అధికారాలను కల్పించడానికి యూనివర్సిటీల చట్ట సవరణ బిల్లును శాసనసభ సెప్టెంబరు 12న ఆమోదించి, గవర్నర్ ఆమోదం కోసం పంపించింది. అప్పటి నుంచి ఈ బిల్లుపై గవర్నర్ ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదు. ఈ నేపథ్యంలో, బిల్లుపై సందేహాలు ఉన్నాయని, వాటిపై చర్చించేం దుకు విద్యా శాఖ మంత్రి రావాల్సిందిగా గవర్నర్ ఈనెల 7న ముఖ్యమంత్రి కార్యాలయానికి లేఖ పంపించారు. నిజానికి, ఆ లేఖను తొలుత విద్యా శాఖకు రాశారని ప్రచారం జరిగింది. ఇదే సందర్భంలో రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ కీలక వ్యాఖ్యలు చేశారు. రాజ్ భవన్ కు ఎవరైనా రావొచ్చని, ప్రగతిభవన్లా కాదన్నారు. ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులపై ఉన్న అనుమానాలు తీర్చాల్సి ఉందని, అందుకే బిల్లుల ఆమోదానికి కొంత సమయం పడుతోంద న్నారు. ఈలోపే తనపై తప్పుడు ప్రచారం చేశారని చెప్పారు. కావాలనే బిల్లులను ఆపుతున్నారనేది అవాస్తవమని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం పంపిన బిల్లులను సమగ్రంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. తెలంగాణ యూనివర్శిటీస్ కామన్ రిక్రూట్ మెంట్ బోర్డు బిల్లు ఎందుకని గవర్నర్ తమిళిసై ప్రశ్నించారు. తన ఫోన్ కూడా ట్యాప్ చేస్తున్నారన్న అనుమానం ఉందన్నారు. తాను ఎలాంటి సమస్యలైనా చర్చించేం దుకు సిద్ధంగా ఉన్నానని స్పష్టం చేశారని చెప్పారు. తుషార్ పేరును ఉద్దేశపూర్వకంగా తీసుకొచ్చారని, తుషార్ గతంలో ఏడీసీగా పని చేశారని తెలిపారు. రాజ్ భవన్ ముందు ఆందోళనలకు రెచ్చగొడుతున్నారని తమిళిసై చెప్పారు. తాను జిల్లాల పర్యటనలో ఉన్నప్పుడు అధికారులు కనీసం ప్రోటోకాల్ పాటించలేదని, దీనిపై రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు మాట్లాడదని ప్రశ్నించారు. మొయినాబాద్ ఫాం హౌస్ కేసులో కూడా రాజ్ భవన్ ను లాగాలని చూశారని చెప్పారు. ఖాళీగా ఉన్న టీచింగ్, నాన్ టీచింగ్ పోస్టులను భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరానని చెప్పారు. ఖాళీగా ఉన్న పోస్టులపై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి సమగ్ర నివేదిక ఇచ్చానని తమిళిసై చెప్పారు.

# అభిషేక్ బోయినపల్లి బెయిల్ పిటిషన్పై విచారణ

## తీర్పును 14కు వాయిదా వేసిన సీబీఐ ప్రత్యేక కోర్టు

**న్యూఢిల్లీ, నవంబర్ 9 (సమ సమాజం):** ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టు అయిన అభిషేక్ బోయినపల్లి బెయిల్ పిటిషన్పై ఢిల్లీలోని సీబీఐ ప్రత్యేక కోర్టు విచారణ చేపట్టింది. గత విచారణలో అభిషేక్ బోయినపల్లి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్ ను కొట్టేయాలని సీబీఐ కోరింది. తాజాగా అభిషేక్ రావు తరఫు లాయర్ వాదనలు వినిపిస్తూ.. 'ఈ కేసులో ఎలాంటి ఆధారాలు సీబీఐకి దొరకలేదు. నెల రోజుల నుంచి అభిషేక్ కస్టడీలో ఉన్నారు. కేవలం నగదు లావాదేవీలకు సంబంధించిన అభియోగాలు మాత్రమే అభిషేక్ పై ఉన్నాయి. వాటికి సంబంధించి కూడా ఇంకా ఎలాంటి ఆధారాలు దొరకలేదు. ఆంధ్రప్రభతో అభిషేక్ కి ఎలాంటి సంబంధాలు లేవు. ఆయనకు అందులో షేర్స్ కూడా లేవు. సమీర్ మహేంద్రుతో ఎలాంటి నగదు లావాదేవీలు చేయలేదని సీబీఐ ప్రత్యేక కోర్టుకు అభిషేక్ తరఫు న్యాయవాది వివరించారు. ఇరుపక్షాల వాదనలు విన్న సీబీఐ కోర్టు జడ్జి ఎంకే నాగ్పాల్.. అభిషేక్ బోయినపల్లి బెయిల్ పిటిషన్ విచారణను సోమవారానికి వాయిదా వేశారు. అభిషేక్ బోయినపల్లి, విజయ్ నాయర్ బెయిల్ పిటిషన్ పై సోమవారం రోజున 14 వ తేదీన సాయంత్రం 4 గంటలకు ఉత్తర్వులు ఇస్తామన్నారు. ఢిల్లీ లిక్కర్ పాలసీ రూపకల్పనలో కొన్ని కంపెనీలకు లబ్ధి చేకూరేలా రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్పీ వ్యవహరించిందని సీబీఐ ఆరోపించింది. తెలంగాణ మద్యం విధాన రూపకల్పనలో కొన్ని కంపెనీలకు లబ్ధి చేకూరేలా రాబిన్ డిస్ట్రిబ్యూషన్ ఎల్ఎల్పీ వ్యవహరించిందని సీబీఐ ఆరోపిస్తోంది. ఈనేపథ్యంలో కంపెనీ డైరెక్టర్ అభిషేక్ బోయినపల్లిని అక్టోబర్10న అరెస్ట్ చేసి ఢిల్లీకి తరలించారు. అప్పటి నుంచి అభిషేక్ తీహార్ జైలులో ఉన్నారు. లిక్కర్ స్కామ్లో భాగంగా అభిషేక్ రావు అకౌంట్ల నుంచి ఇండో స్పిరిట్ ఎండీ సమీర్ మహేంద్రు అకౌంట్లలోకి రూ.3.85 కోట్లు వచ్చినట్లు కోర్టుకు అక్టోబరు 30న సీబీఐ తెలిపింది. ముందుగా సౌత్ లాబీ పేరుతో ఆ మొత్తం 3 అకౌంట్ల నుంచి అభిషేక్ ఖాతాల్లో జమ అయినట్లు పేర్కొంది. అయితే, మొదటి నుంచి ఈ కేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న అభిషేక్ కు రాష్ట్రంలోని పలువురు రాజకీయ నేతలతో సంబంధాలు ఉన్నట్లు సీబీఐ గుర్తించింది. ఇదే వ్యవహారంలో ముంబైకి చెందిన విజయ్ నాయర్, ఢిల్లీకి చెందిన సమీర్ మహేంద్రును ఇదివరకే ఈడీ అధికారులు అరెస్టు చేశారు.




# చలన చిత్రం



ఇంతకాలం ఓపిక పట్టాను

ఇక ట్రోల్ చేసే వారిని వదలబోన్న

# రష్మిక

స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న చాలా రోజుల తర్వాత తన ఇన్ స్టాగ్రామ్ లో సుదీర్ఘ పోస్టు పెట్టారు. కొన్ని రోజులు, నెలలు, ఇప్పుడు సంవత్సరాలుగా తనను ఇబ్బంది పెడుతున్న విషయాల గురించి రష్మిక మందన్న నోరు విప్పారు. తనను ట్రోల్ చేస్తున్న వారిని ఉద్దేశించి ఆమె ఈ పోస్టును రాశారు. ఇప్పటివరకు ఎవరు ఎన్ని ట్రోల్స్ చేసిన భరించాను ఇకపై నాకు అంత ఓపిక లేదని చెప్పారు. కొందరు చేస్తున్న ట్రోల్స్ తనను నిరుత్సాహ పరిచే విధంగా ఉన్నాయని.. గుండె బద్దలు అయ్యేలా నెగిటివిటీ వ్యాప్తి చేస్తున్నారని రష్మిక ఆవేదన వ్యక్తం చేశారు. కెరీర్ స్టార్ట్ చేసినప్పటి నుంచి కొందరు తనపై విషం చిమ్ముతున్నారని.. ఆవేదన చెందారు. ట్రోల్స్ చేసేవాళ్ళు, నెగిటివిటీ స్ప్రెడ్ చేసేవాళ్ళకు తానొక పంచింగ్ బ్యాగ్ కింద మారినట్టు ఆవిడ చెప్పుకొచ్చారు. ప్రతి ఒక్కరూ తనను ఇష్టపడాలని తాను ఆశించడం లేదని, నటిగా ఉన్నప్పుడు కొన్ని కొన్ని విమర్శలు వస్తాయనేది తనకు తెలుసని, దాని అర్థం ద్వేషించమని కాదని రష్మిక స్పష్టం చేశారు. తన అభిమానులను.. గర్వపడేలా చేయడానికి శాయశక్తులా ప్రయత్నిస్తానని అన్నారు. కొందరు తాను చెప్పని విషయాలను కూడా చెప్పినట్లు ప్రచారం చేస్తున్నారని.. తనను టార్గెట్ చూస్తూ సోషల్ మీడియాలో పోస్టులు పెడుతున్నారని అన్నారు. వాటిని చూసి తాను తట్టుకోలేక.. నిరుత్సాహానికి గురవుతున్నట్లు తెలిపారు. కొన్ని ఇంటర్వ్యూలలో తాను చెప్పిన విషయాలు తనకు వ్యతిరేకంగా మారాయన్నారు. సినిమా ఇండస్ట్రీ బయట తన రిలేషన్షిప్స్‌కు హాని కలిగించే విధంగా తప్పుడు కథనాలు ప్రచారం చేస్తున్నారని రష్మిక పేర్కొన్నారు. తనను మెరుగు పరుచుకునేలా వచ్చే విమర్శలను తాను స్వాగతిస్తానని తెలిపారు. చాలా రోజులుగా తాను విమర్శలను విస్మరిస్తూ వస్తున్నానని... అయితే రోజు రోజుకూ వరస్ట్ అవుతోందని రష్మిక వివరించారు. ప్రేక్షకుల నుంచి వచ్చే ప్రేమ, అభిమానం ముందుకు వెళ్లే ధైర్యాన్ని ఇస్తోందని ఆవిడ చెప్పారు. అభిమానుల్ని సంతోషపెట్టడం తనకు ఎంతో ఆనందాన్ని ఇస్తుందని.. ప్రతిఒక్కరూ




# 11న విడుదలవ్వుతున్న యశోద

## లేడీ సూపర్ స్టార్ అంటూ సమంతపై కామెంట్స్

మొన్నటి వరకు లేడి సూపర్ స్టార్ గా అనుష్కశెట్టి ని అనేవారు. ఇప్పుడు ఆమె ప్లేస్ లో సమంత లేడీ సూపర్ స్టార్ గా రాబోతోంది. సమంత నటించిన 'యశోద' ఈ శుక్రవారం విడుదల అవుతోంది. ఈ సినిమా కథ అంతా సమంత చుట్టూ తిరుగుతూ వుంటుంది, ఇందులో లీడ్ యాక్టర్ అంటూ ఎవరూ లేరు. ఈ సినిమా బ్జడెట్ కూడా ఒక స్టార్ యాక్టర్ కి ఎంత పెడతారో అలా పెట్టారు అని తెలిసింది. ఈ సినిమాకి అయ్యే బ్జడెట్ ఎంతో తెలిస్తే మీరు ఆశ్చర్యపోతారు. సుమారు 40 కోట్లు పైన అయింది ఈ సినిమా బ్జడెట్. అలాగే కేవలం సమంత వున్నందు వల్లనే ఈ సినిమా కి అంత క్రేజ్ కూడా వచ్చి, అన్ని బాషలలో పాన్ ఇండియా సినిమాగా విడుదల చేస్తున్నారు. 40 కోట్ల యశోద, లేడీ సూపర్ స్టార్ సమంతకానీ విడుదలకి ముందే నిర్మాత శివలెంక ప్రసాద్ కి లాభాలు వచ్చాయని కూడా అంటున్నారు. శాటిలైట్, ఓ.టి.టి. హక్కుల ద్వారా ఈ సినిమాకి మంచి లాభాలు వచ్చాయని తెలిసింది. ఇప్పుడు థియేటరికల్ విడుదల పరంగా వచ్చే డబ్బు అంతా బోనస్ అని అంటున్నారు. దీన్ని బట్టి చూస్తే సమంత లేడీ సూపర్ స్టార్ కదా! 40 కోట్లు ఆమె మీద పెట్టడమే కాకుండా, విడుదలకి ముందే ఆ డబ్బులు సొంతం చేసుకున్నారు అంటే, కేవలం సమంత వుంది కాబట్టే. ఇప్పుడు పెద్ద స్టార్స్ తప్పితే, వేరే ఎవరి మీద అంత డబ్బు పెట్టడం లేదు, అంత డబ్బు రావటం లేదు కూడా. ఈ సినిమా తెలుగులోనే కాకుండా, హిందీ, తమిళ్, మలయాళం, కన్నడ లో విడుదల అవుతోంది. ట్రైలర్ తో విశేషమయిన క్రేజ్ వచ్చింది ఈ సినిమాకి. హరి మరియు హరీష్ దర్శకులు ఈ సినిమాకి. పెద్ద పెద్ద కట్ ఔట్స్ కూడా థియేటర్స్ దగ్గర, స్టార్ హీరో లకి ఎలా పెడతారో సమంత కి కూడా అలానే పెట్టారు. లేడీ సూపర్ స్టార్ సమంత!

# లైగర్ ఫ్లాప్‌తో పాఠాలు నేర్చుకున్న

## నటుడు విజయ్ దేవరకొండ



విజయ్ దేవరకొండ హీరోగా.. మాస్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో వచ్చిన పాన్ ఇండియా చిత్రం లైగర్ ఫ్లాప్‌పై తాజాగా విజయ్ స్పందించారు. లైగర్ పరాజయంతో పాటు, భవిష్యత్తు ప్రణాళికలపై తన అభిప్రాయాన్ని తెలియజేశారు. ఈ చిత్రం ఫ్లాప్ కారణంగా విరామం తీసుకునే ఆలోచన తనకు లేదని అన్నారు. లైగర్ సినిమాతో తాను ఎంతో విలువైన పాఠాన్ని నేర్చుకున్నట్లు చెప్పారు. ఎక్కడికి వెళ్లినా తన అభిమానులు అదిరిపోయే కమ్‌బ్యాక్‌తో మళ్లీ ప్రేక్షకుల ముందుకు రావాలని కోరుతున్నారని తెలిపారు. 'నేను ఎక్కడికి వెళ్లినా నన్ను అభిమానులు అడిగేది ఒక్కటే. 'అన్నా నువ్వు అదిరిపోయే చిత్రంతో మళ్లీ మా ముందుకు రావాలి' అని. వాళ్లకు నేను చెప్పే సమాధానం ఏంటో తెలుసా..? 'నేను ఎక్కడికీ వెళ్లలేదు కదా.. అని' అంటూ విజయ్ చెప్పుకొచ్చారు.ప్రస్తుతం విజయ్ 'ఖుషీ' చిత్రంలో నటిస్తున్నారు. సమంత కథానాయిక. మజిలీ ఫేం శివ నిర్వాణ ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నారు. యూత్‌ఫుల్ లవ్ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుకున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రంలో కన్నడ యాక్టర్ జయరాం, మురళీ శర్మ, సచిన్ ఖడేకర్, అలీ, వెన్నెల కిశోర్, రాహుల్ రామకృష్ణ, శ్రీకాంత్ అయ్యంగార్, శరణ్య ప్రదీప్ , రోహిణి, లక్ష్మి కీలక పాత్రల్లో నటిస్తున్నారు. విజయ్ దేవరకొండ-సమంత కలయికలో వస్తున్న మొదటి సినిమా కావడంతో ప్రేక్షకులు, మూవీ లవర్స్‌లో అంచనాలు భారీగానే ఉన్నాయి.




# రీ రిలీజ్ కాబోతున్న బాద్‌షా

శ్రీనువైట్ల దర్శకత్వం వహించిన బాద్‌షా చిత్రం 2013లో రిలీజై యావరేజ్‌గా నిలిచింది. రిలీజ్ రోజు పాజిటీవ్ టాక్ తెచ్చుకున్నా, బాక్సాఫీస్ దగ్గర భారీ కలెక్షన్‌లు సాధించలేకపోయింది. శ్రీనువైట్ల అప్పటికే 'దూకుడు'తో ఇండస్ట్రీ హిట్ కొట్టాడు. ఇక దూకుడు తర్వాత ఈ చిత్రం తెరకెక్కడంతో ప్రేక్షకులలో అంచనాలు తారా స్థాయికి చేరుకున్నాయి. అయితే ఈ చిత్రం ప్రేక్షకుల అంచనాలను అందుకోలేక పోయింది. ఈ సినిమా మళ్లీ రీ-రిలీజ్ కాబోతుంది. నవంబర్ 19న ఈ సినిమా రెండు తెలుగు రాష్టాల్లో రీ-రిలీజ్ కానుంది. ప్రముఖ నిర్మాత నట్టి కుమార్ ఈ చిత్రాన్ని రిలీజ్ చేయబోతున్నాడు. యాక్షన్ కామెడీ ఫిలిం నేపథ్యంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని పరమేశ్వరా ఆర్ట్స్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై బండ్ల గణెశ్ నిర్మించాడు. థమన్ సంగీతం అందించిన ఈ చిత్రంలో తారక్‌కు జోడీగా కాజల్ అగర్వాల్ హీరోయిన్‌గా నటించింది. తారక్ కూడా ఒక ఇంటర్వ్యూలో రిలీజ్‌కు ముందు బాద్‌షా చిత్రం బ్లాక్‌బస్టర్ హిట్టవుతుందని అనుకున్నాని చెప్పాడు. అయితే రిలీజ్ రోజు ఫలితం తేడా రావడంతో నమ్మలేకపోయానని చెప్పాడు. ఫలితం ఎలా ఈ సినిమాలో కామెడీ సీన్స్‌కు సెపెరేట్ ఫ్యాన్స్ ఉన్నారు. బ్రహ్మానందం కామెడీని రిపీటేడ్‌గా చూస్తుంటా. ఇక ఈ చిత్రానికి బ్రహ్మానందంకు బెస్ట్ కామెడీయన్ అవార్డు కూడా వచ్చింది.

Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA, Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**, RNI.TELTEL/2016/ 73311, Cell:8897334003 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in